www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 31 డిసెంబర్ 2023
5



వైఎస్ఆర్

నేడు బుడ్డా వెంగళరెడ్డి వర్ధంతి సభ

కడప అర్బన్ : రేనాటి చంద్రునిగా, అపర కర్ణునిగా పేరుగాంచిన ఉయ్యాలవాడకు చెందిన బుడ్డా వెంగళరెడ్డి 123వ వర్ధంతి సభ ఆదివారం ఉదయం పది గంటలకు కడప వైఎస్ఆర్ మెమోరియల్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహిస్తున్నట్లు రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్ధన్‌రాజు ఒక ప్రకటనలో తెలిపారు. 1866లో రాయలసీమలో అతి భయంకరమైన కరువు సంభవించి వేలాది మందిని పొట్టన పెట్టుకుందని పేర్కొన్నారు. ఆ సమయంలో వేలాది మందిని అక్కున చేర్చుకుని మూడు నెలలపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించి ప్రాణాలు కాపాడిన ఘనత బుడ్డా వెంగళరెడ్డిదేనని తెలిపారు. ఆయన దాతృత్వానికి మెచ్చి ఆనాటి బ్రిటీష విక్టోరియా మహారాణి బంగారు పతకాన్ని మద్రాసు ప్రెసిడెన్సీ గవర్నర్ ద్వారా ఆయనకు ప్రదానం చేశారని పేర్కొన్నారు. వర్ధంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేస్తున్న సభలో సిపిఐ, సిపిఎం, ఎపి రెడ్డి సంఘం, కాంగ్రెస్, పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొంటారని తెలిపారు.



కడప నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడీలు

కదం తొక్కిన అంగన్వాడీలు

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ కడప జిల్లాలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం నాటికి 19వ రోజుకు చేరుకుంది. జిల్లా వ్యాపితంగా సచివాలయాల వద్ద ధర్నా నిర్వహించారు. కొన్ని చోట్ల మోకాలిపై నిల్చుని వేడుకుని నిరసన తెలియజేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంగన్వాడీలు మాత్రం సమస్యలు పరిష్కారమయ్యే వరకూ సమ్మె విరమించేది లేదంటూ నినాదాలు చేశారు.

- సచివాలయాల వద్ద ధర్నా
- ప్రజాప్రతినిధుల ఇళ్ల ముట్టడి
- మోకాళ్లపై కూర్చొని నిరసన
- సమ్మెకు టిడిపి నాయకులు విరాళం
- కడపలో సంఘీభావ ర్యాలీ
- 19వ రోజూ కొనసాగిన సమ్మె

కడప అర్బన్ : సిఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని అంగన్వాడీలు చేపట్టిన సమ్మె శనివారం నాటికి 19వ రోజు చేరుకుంది. నగరంలో పోస్టాఫీసు వద్ద వైఎస్సార్ విగ్రహం ఎదుట అంగన్వాడీల నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం కళ్ళుతెరవాలని నినాదాలు చేశారు. అనంతరం వైఎస్ఆర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. నిర్బంధాలతో అంగన్వాడీల ఉద్యమాన్ని ఆపలేరని సిఐటియు జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి కామనురు శ్రీనివాసులురెడ్డి, బి మనోహర్, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగ సుబ్బారెడ్డి, బాదుల్లా, మదిలేటి, ఆర్. లక్ష్మీ దేవి, బి లక్ష్మీదేవి. గంగావతి మాట్లాడారు. ఇప్పటికే రెండుసార్లు మంత్రులు అంగన్వాడీల సమస్యలపై చర్చించి కూడా ముఖ్యమంత్రితో చర్చించకపోవడం దారుణమన్నారు. అంగన్వాడీ ల సమస్యల పట్ల సర్వత్రా సానుకూలత ఉన్నా ముఖ్య మంత్రికి సమస్యను పరిష్కరించడం చేతకావడం లేదా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకురాలు భాగ్యలక్ష్మి, సిఐటియు నాయకులు అంజనా దేవి, పెద్ద ఎత్తున అంగన్వాడి వర్కర్లు, మినీ అంగన్వాడీలు, హెల్పర్లు పాల్గొన్నారు. **బద్వేలు :** ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నిలబెట్టకోవాలని సమ్మెలో భాగంగా శనిఆవరం బద్వేల్ 12వ సచివాలయ వద్ద అంగన్వాడీలు భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు మాట్లాడుతూ 19 రోజులుగా అంగన్వాడీలు అనేక ఆందోళన పోరాటాలు నిర్వహిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని వాపోయారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కె.నాగేంద్రబాబు, సిఐటియు పట్టణ కో– కన్వీనర్ప్ పి.సి.కొండయ్య ,సిఐటియు నాయకులు రాజగోపాల్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కదిరయ్య, డివైఎఫ్ఐ నాయకులు అదిల్, ఐద్వా సంఘం నాయకులు బాలమ్మ నాగమ్మ అంగన్వాడీ ప్రాజెక్ట్ నాయకురాలు సుభాషిని, ఉసేనమ్మ, విజయమ్మ, శోభా దేవి, సుభద్ర, జయప్రదమ్మ, రాధమ్మ, రత్నమ్మ, తులసమ్మ, కళావతి, కె.వి సుభాషిని, వాణి, వసంత, సరోజనమ్మ, వందలాదిమంది అంగన్వాడీలు పాల్గొన్నారు. **చాపాడు :** వివిధ రకాలుగా నిరసన తెలుపుతున్న అంగన్వాడీ కార్యకర్తలు శనివారం సచివాలయాన్ని ముట్టడించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన ప్రారంభించి అనంతరం ర్యాలీగా చాపాడు సచివాలయం వద్దకు వెళ్లి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తల మండల నాయకులుసుజాత మాట్లాడుతూ అంగన్వాడీలు తమ న్యాయమైన కోరికలు పరిష్కరించాలని నిరసన తెలుపుతున్నప్పటికీ ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు స్పందించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. **వేంపల్లె :** అంగన్వాడీ కేంద్రాల్లో పని చేసే ఉద్యోగులకు జీతాలు పెంచడంతో పాటు గ్రాట్యుటీ ఇవ్వాలని అంగన్వాడీలందరూ వేంపల్లెలోని ప్రజాప్రతినిధుల ఇళ్లను ముట్టడి చేశారు. అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలంటూ చేస్తున్న సమ్మె శనివారం నాటికి 19వ రోజుకు చేరుకొంది. దీంతో అంగన్వాడీలు జడ్పిటిసి రవికుమార్‌రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ చంద్ర ఓబుల్‌రెడ్డి ఇళ్లను ముట్టడించి వినతి పత్రాలు అందజేశారు. అంగన్వాడీల సమస్యలను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని అంగన్వాడీ సంఘాల నాయకులు సరస్వతి, లలితా, సావిత్రి, శైలజా, శాంత కుమారి, శ్యామలాలు కోరారు. అంగన్వాడీల సమస్యలను సిఎం జగన్, ఎంపీ అవినాష్‌రెడ్డి దృష్టికి తప్పక తీసుకెళ్తామని ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు, ఎఐటియుసి ఆధ్వర్యంలో అంగన్వాడీలు మోకాళ్లపై కూర్చుని సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి సత్య నారాయణ, ఎఐటియుసి రాష్ట్ర నాయకులు మంజుల మాట్లాడుతూ అంగన్వాడీలు 19 రోజుల నుంచి ఆందోళన కొనసాగిస్తున్నా ప్రభుత్వం వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైందని కాదన్నారు. టిడిపి నాయకులు సి.ఎం సురేష్ నాయుడు టెంట్ వద్దకు వచ్చి అంగన్వాడీలకు ఉద్యమ అవసరాల రూ. లక్ష రూపాయలు అందించారు. రోజూ భోజనాలు కూడా ఏర్పాటు చేస్తున్నామని, సమ్మె ముగిసే వరకు మీకు అండగా ఉంటామని తెలిపారు. బిజెపి నాయకులు న్యాయవాది గొర్రె శ్రీనివాసులు అంగన్వాడీలకు మద్దతు తెలిపారు. ఆందోళనలో కార్యదర్శి విజయ్ కుమార్ డివైఎఫ్ఐ నాయకులు డేవిడ్ అంగన్వాడీ యూనియన్ కార్యదర్శి సుబ్బలక్ష్మి, రాజి, గీత, నిర్మల, కృష్ణవేణి, లక్ష్మీదేవి, విజయ,నాగలక్ష్మి అంగన్వాడీ టీచర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. **పులివెందుల టౌన్ :** ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సమ్మె ప్రారంభించి 19 రోజులు అయిన సందర్భంగా శనివారం పులివెందుల తహశీల్దార్ కార్యాలయ ఆవరణంలో నల్ల దుస్తులను ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె ఆగదని అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. **పోరుమామిళ్ల :** స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు గడ్డితింటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల అధ్యక్షుడు బొజ్జ చిన్నయ్య మాట్లాడుతూ 19 రోజులుగా అంగన్వాడీలు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సెక్టారు లీడర్ విజయమ్మ సుధా, స్వాతి, నారాయణమ్మ జోస్పీన్,పోరుమామిళ్ల అంగన్వాడి సెక్టార్ లీడర్లు, కార్యకర్తలు ,అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు మినీ అంగన్వాడీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. **ముద్దనూరు :** జగనన్న అంగన్వాడీలను అలుసుగా చూస్తూ నిర్లక్ష్యం చేస్తున్నారని డివైఎఫ్ నగర కార్యదర్శి వీరనాల శివకుమార్ అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు చేపట్టిన సమ్మెకు సంఘీభావం తెలిపారు. జగన్ అంగన్వాడీలను అలుసుగా చూస్తున్నారన్నారు. అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేక పోతే రానున్న ఎన్నికల్లో మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ నాయకులు కళావతి, ప్రమీల పాల్గొన్నారు. **మైదుకూరు :** తమ పొట్ట కొట్టొద్దు అంటూ అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు ప్రొద్దుటూరు రోడ్డులోని 9వ వార్డు సచివాలయాన్ని ముట్టడించారు. శనివారం మైదుకూరులో అంగన్వాడీల 19వ రోజు సమ్మెలో భాగంగా అంగన్వాడీలు సచివాలయం సిబ్బందితో తమ సమస్యను విన్నవించారు. తాము విధుల్లో ఉంటే మీరు చొరబడే ప్రయత్నం సరికాదని పేర్కొన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జి.శివకుమార్, ఎఐటియుసి నాయకులు శివరాం, సిపిఎం మండల కార్యదర్శి షరీఫ్, సిఐటియు నాయకులు జహంగీర్‌బాషా, అంగన్వాడీ నాయకులు అనుషా, రిజ్వాన, రమాదేవి, లతా పాల్గొన్నారు. **జమ్మలమడుగు :** పట్టణంలోని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 19వ ఆకారంతో అంగన్వాడీలు నిరసన చేపట్టారు. శనివారం జమ్మలమడుగు పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదురుగా అంగన్వాడీలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు, ఎఐటియుసి ఆధ్వర్యంలో 1.2 వార్డు సచివాలయ సిబ్బందికి అంగన్వాడీ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ నాయకులు భాగ్యమ్మ, సిఐటియు నాయకులు దాసరి విజయ్ లక్ష్మీదేవి, జ్యోతి,ఎఐటీయూసీ నాయకులు ప్రసాదు, నరసమ్మ, నాగలక్ష్మి పాల్గొన్నారు.


అంగన్వాడీల ఉద్యమానికి రూ.లక్ష నగదు ఇస్తున్న సి.ఎం. సురేష్


బద్వేల్‌లో సచివాలయ సిబ్బందికి అంగన్వాడీల వినతి


జమ్మలమడుగులో సచివాలయ సిబ్బందికి వినతి పత్రం ఇస్తున్న అంగన్వాడీలు

డిమాండ్లు పరిష్కరించే వరకూ

ఆందోళన విరమించబోం

- 5వ రోజుకు చేరుకున్న మున్సిపల్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి - కడప అర్బన్

మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లు తీర్చే వరకూ ఆందోళన విరమించబోమని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నగర అధ్యక్షులు సుంకర రవిపేర్కొన్నారు. పాత మునిసిపల్ ఆఫీస్ వద్ద తెల్లవారు జాము నుంచే మహిళ కార్మికులు, డ్రైవర్లు, లోడర్లు, సిఐటియు ఆధ్వర్యంలో వాహనాలను అడ్డుకుని ధర్నా నిర్వహించారు. కార్పొరేషన్ ఆఫీస్ ఎదుట వైసిపి ప్రభుత్వం కార్మికులకు ఉరి వేసింది అన్నట్లు మెడకు ఉరి వేసుకుని తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ నగర్ అధ్యక్షులు మాట్లాడుతూ సమ్మె మొదలై 5 రోజుల అవుతున్నా ప్రభుత్వం చలనం లేకుండా పోయిందని వాపోయారు. బాధ్యత కలిగిన మంత్రి అది ములపు సురేష్ కార్మికులను నీచంగా మాట్లాడడం ఎంత వరకు సమంజసమో వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. కార్మికులు గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని చెప్పారు. సిఎం కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, నాలుగున్నరేళ్లుగా ఎదు చేసి పలు ఆందోళనలు, చర్యలు జరిపి ఇప్పుడు నిరవధికంగా సమ్మెకు సిద్ధపడ్డామని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మికుల న్యాయమైన డిమాండ్లు తీర్చాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్మికులు పాల్గొన్నారు. **మైదుకూరు :** మున్సిపల్ కార్మికుల సమ్మె శనివారం ఐదవ రోజుకు చేరుకుంది. అప్కాస్ లేకుండా పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం పనికితగ్గ వేతనం ఇవ్వాలని, ఇంజినీరింగ్ కార్మికులకు హెల్త్,రిస్క్ అలవెన్స్ లు, టెక్నికల్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కోవిడ్ –19 సమయంలో పనిచేసిన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. పట్టణ విస్తీర్ణం, పెరుగుతున్న జనాభా దృష్ట్యా కార్మికులను పెంచాలని డిమాండ్ చేశారు. మైదుకూరు మున్సిపల్ (సిఐటియు) ట్రెసరర్ జి. చిన్న అధ్వర్యంలో లక్షుమయ్య, శేఖర్, వెంకట సుబ్బయ్య, పుళ్ళమ్మ, విశ్వనాధం, చిన్న రాముడు, నాగయ్య, పాపారాయుడు, ఒబులమ్మ, కార్మికులు పాల్గొన్నారు. **బద్వేలు :** మున్సిపల్ కార్మికులకు జగనన్న ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మె 5 రోజులో భాగంగా శనివారం స్థానిక పురపాలక సంఘ కార్యాలయం వద్ద బద్వేల్ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ నల్ల బెలూన్లతో తమ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా యూనియన్ పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షుడు దియ్యాల హరి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని గడచిన ఐదు రోజులుగా మున్సిపల్ కార్మికులు రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె నిర్వహిస్తుంటే ప్రభుత్వం సమ్మె విరమణకు అవసరమైన చర్యలు చేపట్టకపోవడం దారుణమని వాపోయారు. సమ్మెకు బద్వేల్ పురపాలక సంఘం 13వ వార్డు తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ షేక్ హసన్ తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు, పట్టణ కో– కన్వీనర్ పి.సి.కొండయ్య, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని, పట్టణ కార్యదర్శి జి. నాగార్జున, నాయకులు జీవి రమణారెడ్డి, ఆదిల్ యూనియన్ పట్టణ అధ్యక్షులు పులి శ్యాం ప్రవీణ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు దియ్యాల హరి, ఉపాధ్యక్షులు దియ్యాల దేవమ్మ, గంటా శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి దియ్యాల నాగేంద్రబాబు, కార్యదర్శులు నాగరపు సత్యరాజు, బద్వేల్ ప్రవీణ్ కుమార్, నేలటూరు పాలయ్య, కోశాధికారి కాలువ శివకుమార్ కమిటీ సభ్యులు పద్మిశెట్టి రామయ్య, ఇండ్ల చంద్రశేఖర్, తేళ్ల కిరణ్ పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు :** అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం కోరుతూ మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మె శనివారం ఐదవరోజుకు చేరుకుంది. కౌన్సిల్ సమావేశానంతరం ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి పిలుపు మేరకు కార్మిక సంఘ నాయకులు సాల్మన్, చంటి మిగిలిన నాయకులు ఎమ్మెల్యేతో చరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన సొంత నిధులు ఒక్కొక్కరికి రూ.3000 చొప్పున అదనంగా ఇస్తామన్నారు. దీంతో పాటు రూ.2లక్షల వరకు బీమా సౌకర్యం కల్పిస్తామని, తక్షణం సమ్మె విరమించి విధుల్లో చేరాలని తెలిపారు. స్పందించిన కార్మిక సంఘ నాయకులు తన సొంత నిధులు ఇస్తామని చెప్పినందుకు ధన్యవాదాలు తెలుపుతూనే ఈ ప్రతిపాదనను సున్నితంగా తిరస్కరించారు. ఈ సమ్మె జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతోందని తమ పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తే బాగుటుందన్నారు. ఈ సమ్మెలో 240 మంది కార్మికులతో పాటు 40 మంది క్లాప్ డ్రైవర్లు పాల్గొన్నారు. **జమ్మలమడుగు :** మున్సిపల్ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, పనికి తగ్గ వేతనం చెల్లించాలనే డిమాండ్లతో ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక మున్సిపల్ మస్టర్ పాయింట్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి శేఖర్, సిఐటియు పట్టణ కార్యదర్శి దాసరి విజయ్, సిఐటియు కమిటీ సభ్యులు నాగన్న, కోశాధికారి శివన్న, చెన్నయ్య. గ్రేస్ అమ్మ. పట్టణ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.


కడపలో మెడకు ఉరితాళ్లు బిగించుకుని నిరసన తెలియజేస్తున్న కార్మికులు


జమ్మలమడుగులో కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలియజేస్తున్న మున్సిపల్ కార్మికులు

నేరాలు తగ్గుముఖం : ఎస్‌పి

ప్రజాశక్తి - కడప ప్రతినిధి



జిల్లాలో నేరాల సంఖ్య తగ్గుముఖం పట్టిందని ఎస్‌పి సిద్ధార్థ్‌కౌశల్ పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2024లో మరింత సమర్థవంతంగా పని చేసి తగ్గుదల పరంపరను కొనసాగిస్తామన్నారు. గతేడాదితో పోలిస్తే 22 శాతం మేర నేరాలు తగ్గుముఖం పట్టాయన్నారు. రోడ్డు ప్రమాదాలు, హత్యా నేరాలు, ఎస్‌సి, ఎస్‌టి కేసులు, మహిళలు, సైబర్ నేరాలను కలిపి పరిశీలిస్తే ఆశావహ పరిస్థితి కనిపిస్తోందని తెలిపారు. విజిబుల్ పోలీసింగ్, అసాంఘిక శక్తులపై నిఘా, అవగాహనా కార్యక్రమాలను చేపట్టడం, పీడియాక్ట్ ప్రయోగం, నాటుసారా,అక్రమ మద్యంపై ఉక్కు పాదం మోపామన్నారు. గతేడాది 951 హత్యానేరం కేసులు నమోదు కాగా, 2023లో681 కేసులు నమోదయ్యాయని తెలిపారు. ఈలెక్కన 29 శాతం తగ్గుదల కనిపిసోతందన్నారు. ఆస్తుల కబ్జా కేసుల్లో 26 శాతం తగ్గుముఖం పట్టాయని తెలిపారు. గతేడాది 407 కేసులు నమోదు కాగా,2023లో 303 కేసులు నమోదయ్యాయని చెప్పారు. ఇదేతరహాలో చోరీలు, రాత్రిపూట దొంగతనాలు సైతం తగ్గాయన్నారు. క్రికెట్‌బెట్టింగ్, గ్యాంబ్లింగ్, మట్కా, కోడిపందేలపై దాడులు ముమ్మరం చేశామన్నారు. దీంతో 943 మందిపై కేసులు నమోదు చేసి 4453 మందిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపామన్నారు.13 కేసులు నమోదు చేసి 72 మందికి అరెస్టు చేశామన్నారు. గంజాయి విక్రయాలపై ముమ్మరంగా దాడులు నిర్వహించామన్నారు. జిల్లాలో అక్రమ మద్యంపై దాడులు చేశామ న్నారు. ఈమేరకు 545 కేసులు నమోదు చేసి 679 మందిని అరెస్టు చేశామని చెప్పారు. 3413 లీటర్లను స్వాదీనం చేసుకున్నామని తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసుల్లో 22 శాతం తగ్గుదల నమోదు చేశామన్నారు. రోడ్డు ప్రమాదాల్లో గణనీయంగా పురోగతి సాధించామన్నారు. రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించడం వల్ల సాధ్యమైందని తెలిపారు. గతేడాది 801 కేసులు నమోదు కాగా ఈయేడాది 625 కేసులు తగ్గుదల నమోదు కావడం గమనార్హమన్నారు. ట్రాఫిక్, డ్రంకెన్‌డ్రైవ్, కిడ్నాప్, మహిళలపై నేరాలు, సైబర్ నేరాలు, హత్యా కేసులు, అత్యాచార కేసులు, సింపుల్ హర్ట్స్, చీటింగ్ కేసులు, ఫాస్ట్‌ట్రాక్ కేసులు, దర్యాప్తులో ఉన్న కేసుల్లో గణనీయంగా తగ్గుదల కనిపిస్తోందన్నారు.

మద్యపాన నిషేధం ఎప్పుడు?

ప్రజాశక్తి-కడప అర్బన్

మద్యపానాన్ని నిషేధిస్తామని హామీనిచ్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎప్పుడు నిషేధిస్తారని టిడిపి అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ ప్రశ్నించారు. శనివారం పాత బస్టాండ్ లోని ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మన్సూర్ అక్బర్ మాట్లాడుతూ మొదటగా మద్యపాన నిషేధం అని చెప్పి అధికారంలోకి వచ్చిన వెంటనే దశల వారిగా నిషేదిస్తామని చెప్పి, ఇప్పుడు చేయలేదని విమర్శించారు. మద్యం ధరలు అమాంతం పెంచి వచ్చే ఆదాయంతో నవరత్నాలు నడిపిస్తున్నారని విమర్శించారు. మాట తప్పిన ప్రభుత్వంపై ఉమ్మడి జిల్లాల వైసిపి ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, ఎంపీలు పోరాటం చేసి ప్రజల పక్షాన నిలువాలని డిమాండ్ చేశారు. 2024 ఎన్నికల్లో మద్యపానాన్ని నిషేధించి ఓట్లు అడుగుతానని చెప్పిన సిఎం జగన్ ఓట్లు అడగకుండా ఉండగలరా అని అన్నారు. సమావేశంలో మైనార్టీ నాయకులు రూపనగుడి హుస్సేన్, బాబయ్య, దస్తగిరి, సంపత్, భాను ప్రకాష్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి : జడ్జి

ప్రజాశక్తి- కడప

ప్రజా వినియోగిత సేవలపై ఆయా శాఖలకు వచ్చిన కేసులను వెంటనే క్లియర్ చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ జి.శ్రీదేవి, పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ ఎస్. బాబా ఫక్రుద్దీన్ పేర్కొన్నారు. శనివారం స్థానిక జిల్లా కోర్టు కాంప్లెక్స్‌లో న్యాయసేవా సదన్ భవనంలో శాశ్విత లోక్ అదాలత్ ఆధ్వర్యంలో ప్రజా వినియోగిత సేవా రంగాల్లో న్యాయ సేవలపై వివిధ శాఖల జిల్లా అధికారులకు అవగాహన, సమీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా వినియోగిత సేవలపై ఆయా శాఖలకు వచ్చిన కేసులను వెంటనే పరిష్కరించాలన్నారు. పర్మినెంట్ లోక్ అదాలత్ అందించే తీర్పు భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుతో సమానమని చెప్పారు. పర్మినెంట్ లోక్ అదాలత్ ద్వారా ఫిర్యాదుదారులు ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా సత్వర న్యాయ పరిష్కారం ఉంటుందన్నారు.

మొక్కుబడి!

ప్రజాదృష్టి

ఆటలు సరే...ఆచరణే ముఖ్యం. కానీ ఇటువంటి ఆచరణ, దూరదృష్టే లోపించింది. జిల్లాలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ముక్కుతూ మూలుగుతూ ముందుకు సాగుతోంది. జిల్లా ఉన్నతాధికారులకు ఆయా మండలాల బాధ్యతలు అప్పగించడంతో కార్యక్రమం పట్టాలెక్కింది. అరకొర వసతులు, ఆటల నిర్వహణలో కీలకపాత్ర పోషించే అంపైరింగ్ వనరుల కొరతల మధ్య ఆడుదాం ఆంధ్ర నడుస్తోంది. జిల్లాలో సుమారు 200 క్రీడా ప్రాంగణాలు, అంపైరింగ్ నిర్వాహకుల కొరత వెక్కిరిస్తోంది. నాసిరకపు క్రీడా సామగ్రితో కుంటి నడకలు నడుస్తోంది. క్రీడల పట్ల, ఆన్‌లైన్ అప్‌లోడ్ చేయడంలో అవగాహన లేని ఎంపిడిఒలు సస్పెన్షన్ నోటీసులు జారీ చేయడం వంటి ఘటనలతో చర్చనీయాంశంగా మారింది. జిల్లాలోని 35 మండలాల ఎంపిడిఒల్లో ఉలికిపాటు కనిపిస్తోంది. దీన్ని నుంచి బయటపడటానికి దీర్ఘకాలపు సెలవులపై వెళ్లే ఆలోచనలు చేస్తున్నారనే వార్తల నేపథ్యంలో ఆడుదాం ఆంధ్ర మసకబారుతోంది. ఓ వైపు కింది స్థాయిలోని నాలుగో తరగతి ఉద్యోగుల ఆందోళనలు, మరో వైపు ఇద్దరు ఎంపిడిఒలకు సస్పెన్షన్ నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో ఉత్సాహం కొరవడింది. క్రికెట్ మినహా ఏషియన్, ఒలింపిక్ క్రీడల్లోని ఆటలు లేకపోవడంతో క్రీడాస్ఫూర్తి సన్నగిల్లిందని చెప్పవచ్చు. బడ్జెట్లలో క్రీడలకు సముచిత కేటాయింపులు చేయకుండా, ఐదు రకాల ఆటలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా క్రీడా స్ఫూర్తిని రగిలించాలను కోవడం అవివేకమని చెప్పుకోవచ్చు. దేనికైనా సముచిత కేటాయింపులు, తాత్కాలిక, దీర్ఘకాలిక ప్రణాళికల అమలుతో ముందుకెళ్తేనే సత్ఫలితాలు సాధ్యం. డిఎంఎఫ్, సిఎస్ఆర్ వంటి నిధుల సహాయంతో ఎన్నికల క్రీడలు ఆడడం సహేతుకం కాదు. కేంద్ర ప్రభుత్వం, క్రీడా సమాఖ్యలు క్రీడాకారుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న నేపథ్యంలో క్రీడల సమాఖ్యల వ్యవహారాలు ఏవగింపును కలిగిస్తున్నాయని చెప్పవచ్చు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలను ప్రోత్సహించాలనే ఆలోచనలు ఉంటే రాబోయే బడ్జెట్లలో సముచిత కేటాయింపులు చేయడం, వాటి ఫలితాల సాకారానికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. అటువంటి దీర్ఘకాలిక వ్యూహం కొరవడిన నేపథ్యంలో దీర్ఘకాలిక దృష్టి లేకుండా ఏవో తాత్కాలిక ప్రయోజనాల కోసం మొక్కుబడిగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని సాగించడం వల్ల ఎటువంటి ప్రయోజనమూ ఉండదని చెప్పవచ్చు. జిల్లాలో ఒకవైపు ఎగిసిపడుతున్న వ్యతిరేకత..మరోవైపు జిల్లాలోని యువజనుల్లోని క్రీడాసక్తిని కొల్లగొట్టి సొమ్ము చేసుకోవాలనే రాజకీయ ఉద్దేశంతో ఆటలను నిర్వహించడం క్రీడాస్ఫూర్తిని అపహాస్యం చేసినట్లే అవుతుందని చెప్పవచ్చు.

- ప్రజాశక్తి- కడప ప్రతినిధి

ప్రభుత్వ భూమి కబ్జాకు యత్నం

ప్రజాశక్తి - కడప అర్బన్

కడప – తిరుపతి జాతీయ రహదారిలోని సిద్ధపటం మండలం కనుమలో పల్లెలోని ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు కొందరు సిద్ధమయ్యారు. కనుమలోపల్లి ఆంజనేయ స్వామి గుడి సమీపంలో సర్వే నంబర్ 4 లో సుమారు 80 సెంట్ల భూమిని స్వామివారి ముసుగులో భూమిని కబ్జా చేసిభూమిని చదును చేశారు. స్థానిక రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంతో కబ్జాదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఆక్కడ కోటి రూపాయలు పైగానే విక్రయించే ఈ భూమిలో కొన్ని రోజులుగా చదును చేస్తున్న రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తూ ఉన్నారని ఇందులో వారికి కూడా భాగస్వామ్యం ఉంటుందేమోనని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సిద్ధవటం మండలంలో ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని ఆరోపణ వినిపిస్తున్నాయి, ఇందుకు సంబంధించిన ఉన్నతాధికారులు కూడా విచారణ చేస్తున్న క్షేత్రస్థాయిలో మాత్రం కబ్జాదారులకు ఎవరు అడ్డు చెప్పడం లేదని వ్యాఖ్యానిస్తున్నారు.

'ఖూన్‌కా రిస్తా' సేవలు అభినందనీయం

ప్రజాశక్తి- కడప అర్బన్


మాట్లాడుతున్న సలావుద్దీన్

ఖూన్ కా రిస్తా సేవలు అభినందనీయమని ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ పేర్కొన్నారు. నగరం లోని హజ్రత్ అయేషా కళాశాల ప్రాంగణంలో శనివారం ఖున్ కా రిష్టా వారు నిర్వహించిన రక్తదాన అవగాహనా, ఖున్ కా రిష్టా నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సమాజంలో చాల మంది రోగులకు రక్తం దొరకక చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని అడ్డుకోవాలంటే మనమందరం ముందుకు వచ్చి రక్తదానం చేయాల్సిన అవసరమెంతైనా ఉందని చెప్పారు. జిల్లాలో కెకెఆర్ చైర్మన్ తారిఖ్ అలీ రక్తదాన శిబిరాలు, అత్యవసర సమయాల్లో రక్తదాతలను సమకూర్చడంలో అద్భుతంగా పని చేస్తున్నారని తెలిపారు. వీరికి మన వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఖున్ కా రిష్ట ట్రస్ట్ చైర్మన్ యం.తారిఖ్ అలీ విద్యార్థినులకు రక్తదాన అవగాహన కల్పించారు. రక్తదానం చేసే ప్రతి యువతీ, యువకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ నజిముద్దీన్, డాక్టర్ హిదాయతుల్లా, అయేషా కళాశాల కరస్పాండెంట్ సుల్తాన్, కౌశాధికరి యాసిన్, ఇంతియాజ్, రెహ్మాన్, సత్తార్, విద్యార్థినులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సుంకేసుల బాదుల్లా

కార్పొరేషన్ చైర్మన్‌గా రసూల్ నియామకంపై హర్షం

ప్రజాశక్తి -కడప సిటీ

దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రసూల్‌ను ప్రభుత్వం రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించడం పట్ల నూర్ బాష్ దూదేకుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకేసుల బాదుల్లా హర్షం వ్యక్తంచేశారు ఈ సందర్భంగా ఆయన నగరంలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం మాట్లాడారు. వైస్ కుటుంబానికి విధేయుడుగా రసూల్ ఉన్నాయని, ఆయన సేవలను గుర్తించి దూదేకుల కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించడం పట్ల సిఎం జగన్ మోహన్ రెడ్డికి రాష్ట్ర దూదేకుల సంఘం తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని చెప్పారు. పదవి రావడానికి కృషి చేసిన ఎంపీ వైస్ ఆవినాష్ రెడ్డికి, డిప్యూటీ సిఎం అంజాద్ బాషాకు, మేయర్ సురేష్ బాబుకు దన్యవాదాలు తెలియజేశారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు పగిడాలా పెద్దన్న, జిల్లా కార్యదర్శి రాయపాటి దస్తగిరి, సంఘం నాయకులు ఫకృద్దీన్, గంగులు, ఇమామ్ బాషా, లోమాడా ఎంపిటిసి రాజబాబు మురచి తలపల్లి సర్పంచ్ బాబా ఉస్సేన్ సాయి ఉస్సేన్ మస్తాన్ సంపత్ పాల్గొన్నారు.

ఎస్‌టియు వజ్రోత్సవాల పోస్టర్లు ఆవిష్కరణ

కడప అర్బన్ : స్వాతంత్ర్యోద్యమంలో ఉద్భవించిన ఘనచరిత్ర కలిగిన సంఘం ఎస్‌టియు అని ఆ సంఘ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి తెలిపారు. శనివారం కడపలోని వివిఆర్ ఎస్‌టియు భవన్‌లో సంఘ వజ్రోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సంక్షేమమే ధ్యేయంగా ఆవిర్భవించినదని పేర్కొన్నారు. ఎన్నో ఉద్యమాలకు సారథ్యం వహించి ముందుండి పోరాడిన సంఘం ఎస్‌టియు అన్నారు. సంఘం ఆవిర్భవించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జనవరి 12, 13 తేదీలలో కర్నూలులో వజ్రోత్సవ వేడుకలు జరుగను న్నాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రమణారెడ్డి, వెంకటసుబ్బయ్య, రాష్ట్రనాయకులు బాలగంగిరెడ్డి, గురుకుమార్, ఇలియాస్ బాషా, సురేష్ బాబు,నరసింహారెడ్డి, జయరామయ్య, సంగమేశ్వరరెడ్డి, శివారెడ్డి, పాలకొండయ్య, రాధాక్రిష్ణమూర్తి పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న చల్లా రాజగోపాల్

'చల్లా' ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

పట్టణంలో నిరాశ్రయులకు పాదచారులకు ప్రయాణికుల ఆకలి తీర్చేందుకు సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకృష్ణాలయ యాదవ సేవ కమిటీ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగా స్థానిక మైదుకూరు రోడ్డులోని అన్వర్ థియేటర్ దగ్గర ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని చల్లా రాజగోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని నెలలుగా ప్రతి శనివారం, పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించడంతో తనకెంతో సంతృప్తి, ఆనందం ఇస్తుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో చల్లా మహేష్ యాదవ్, చల్లా రవిశంకర్ యాదవ్, మూర బోయిన శ్రీనివాస యాదవ్, బిసి రామచంద్ర రాజు, శ్రీనివాసులు, సీతంపల్లి రమణ, జయచంద్ర, నల్లం రవిశంకర్, యేసునాథరెడ్డి, శివ, బోడెం ప్రసాద్, ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు నైతిక విలువలు నేర్పించాలి

ప్రొద్దుటూరు : విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన బోధన అవసరమని విశ్రాంత ఉపాధ్యాయులు శేషిరెడ్డి తెలిపారు. హోమస్‌పేట పురపాలక ప్రాథమిక పాఠశాలలోని 4,5 తరగతుల విద్యార్థులకు గణితం వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు శనివారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో ఆరోగ్యకరమైన పోటీని అలవర్చాలన్నారు. చదువుపై ఏకాగ్రత ఉంచాలన్నారు. చదివిన ప్రతి అంశాన్ని అర్థం చేసుకొని చదవాలన్నారు. బట్టీ విధానం మంచిది కాదన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పించాలన్నారు. శేషిరెడ్డి కుమారుడు కొండారెడ్డి, నళిని దంపతులు కార్యక్రమానికి సహకారం అందించినట్లు ప్రధానో పాధ్యాయులు రవీంద్రుడు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీరాముడు అందరివాడు : పిసిసి

వేంపల్లె : శ్రీరాముడు అందరి వాడు, సకల గుణాభిరాముడని పిసిసి మీడియా ఇన్‌ఛార్జి తులసిరెడ్డి అన్నారు. శనివారం శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో అయోధ్య అక్షింతలు ఊరేగింపు కార్యక్రమం వేంపల్లెలోని పుర వీధుల్లో నిర్వహించారు. ఈ అక్షింతలు ఊరేగింపులో ఆయన పాల్గొని మాట్లాడారు. అయోధ్య నుంచి శ్రీరాముని పవిత్ర అక్షింతలు వేంపల్లెకు రావడం సంతోషకరం అన్నారు. కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా శశిభూషణ్ రెడ్డి, గాలి హరిప్రసాద్, సుష్మా, రామచంద్రారెడ్డి, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, రామగంగిరెడ్డి, అంజీ, కొత్తూరు రెడ్డయ్య, కుర్రాకుల వెంకటేష్, రామాంజనేయురెడ్డి, చంద్ర, పాపిరెడ్డి, సుధాకర్ పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో వైసిపి ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టిడిపి కడప నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి వి.ఎస్. అమీర్ బాబు, సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి విమర్శించారు. శనివారం బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ప్రారంభించారు. అక్కడి నుంచి రోడ్డుకు ఇరు వైపులా ఉన్న వాపారులను పలకరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని రకాల పన్నులు ప్రజల నెత్తిన వేసి భారం మోపుతున్నారని పేర్కొన్నారు. విద్యుత్, ఆర్‌టిసి ఛార్జీలు విపరీతంగా పెంచేశారన్నారు. ఎక్కడా లేనివిధంగా పెట్రోల్, డీజిల్ ధరలు మన రాష్ట్రంలో ఉన్నాయని పేర్కొన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే హారాలు తగ్గించాలని ప్రజలు తమను కోరుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, ఉపాధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది లింగాల శివశంకర్ రెడ్డి, మాజీ వార్డు మెంబర్ జయరామిరెడ్డి, పాలకొండ్రాయిడ్ దేవస్థానం మాజీ చైర్మన్ ఓబుల్‌రెడ్డి, బిసి సెల్ కార్యదర్శి శ్రీనివాసులు, తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, నాయకులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ముద్దనూరు : టిడిపి పాలనలోనే ప్రజల భవిష్యత్తుకు గ్యారంటీ లభిస్తుందని జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పలు వీధుల్లో శనివారం భూపేష్ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించి టిడిపి మేనిఫెస్టో పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, రమణారెడ్డి, టౌన్ అధ్యక్షులు రంగారెడ్డి, మండల అధ్యక్షులు శివరామిరెడ్డి, మైనారిటీ నాయకులు అబ్దుల్ ఖాదర్, నాయకులు నాయుడు, రాజశేఖర్ యాదవ్, దామోదర్,భాస్కర్ రెడ్డి, బాబా అమీర్, సాయి, మాబు, లక్ష్మి నారాయణ, ప్రేమ్ నాథ్ రెడ్డి,రామకృష్ణారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు. **చెన్నూరు :** టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తానరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల కన్వీనర్ కల్లూరు విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ శనివారం కొరకాయిల్ గ్రామంలో నిర్వహించారు. మినీమేనిఫెస్టోను ప్రజలకు వివరించి, మొబైల్లో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేయించారు. కార్యక్రమంలో 71 బూత్ ఇన్‌ఛార్జి జడ లక్ష్మీనారాయణ, సర్పంచ్ సురేంద్ర, శ్రీకాంత్, రామకృష్ణారెడ్డి, బలిదడిపి క్లస్టర్ ఎం.కె. కాంత్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

7న జిల్లా స్థాయి చెకుముకి సంబరాలు

ప్రజాశక్తి- ఖాజీపేట

స్థానిక ఆర్ఐఎస్ జూనియర్ కళాశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జనవరి 7న జిల్లా స్థాయి చెకుముకి సంబరాలు నిర్వహించనున్నట్లు జన విజ్ఞాన వేదిక అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జన విజ్ఞాన వేదిక జిల్లా స్థాయి పోటీల గురించి చర్చించుకున్నారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు బాల బయన్న, పోలంకి శ్రీరాములు, వెంకటేశ్వర్లు, సిద్ధవటం వెంకటసుబ్బయ్య, భాస్కర్ రెడ్డి, బాషా సుబ్బయ్య పాల్గొన్నారు.

వేడుకలు ఆనందంగా జరుపుకోవాలి

ప్రజాశక్తి-ప్రొద్దుటూరు

నూతన సంవత్సర వేడుకలు సబ్‌డివిజన్ పరిధిలోని ప్రజలు ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఎఎస్‌పి ప్రేరణకుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శాంతి భద్రతలకు ఎలాంటి భంగం వాటిల్లకుండా ఎవరి ఇంట్లో వారు వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు. 31న రాత్రి పదిగంటల తర్వాత ప్రజలు అనవసరంగా గుంపులు గుంపులుగా తిరగడం ఒకే ప్రదేశంలో ఉండరాదని పేర్కొన్నారు. వీధులలో రోడ్లపై కేక్‌కటింగ్ కార్యక్రమాలు పెట్టకూడదన్నారు. రాత్రి 10.30 గంటల తరువాత హోటళ్ళు, రెస్టారెంట్లు, టీ అంగళ్లు మూసి వేయాలని తెలిపారు. బ్లూకోల్ట్స్ ద్వారా రాత్రి గస్తీ ఉంటుందని పేర్కొన్నారు. సోషల్‌మీడియాలో అభ్యంతరకరమైన అసభ్యకరమైన అంశాలు పోస్టు చేయరాదన్నారు.

క్రైం కార్నర్

అదుపుతప్పి లిక్కర్ లారీ బోల్తా

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండల పరిధిలోని తిప్పలూరు గ్రామం వద్ద శనివారం సాయంత్రం లిక్కర్ లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్, క్లీనర్ కు ఎటువంటి గాయాలు కాలేదు. ముందు వెళుతున్న వాహనం హఠాత్తుగా బ్రేక్ వేయడంతో వెనకాల లిక్కర్ లోడుతో వస్తున్న లారీ డ్రైవర్ గమనించి ప్రక్కకు తిప్పడంతో రోడ్డు పక్కన ఉన్న కంపచెట్లలోకి దూసుకెళ్లి బోల్తా పడింది. సమాచారం తెలుసుకున్న స్థానికులు గుంపులు గుంపులుగా అక్కడికి చేరుకున్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మద్యం బాటిళ్లను ఎవరు తీసుకెళ్లకుండా ఆపారు. అనంతరం మరో వాహనంలో మద్యం లోడును ఎక్కించి పంపారు.

చెరువు గుంతలో పడి ఎద్దులు మృతి

బి. కోడూరు : మండలంలోని గుంతపల్లె గ్రామ నివాసి నాగూరు ఈశ్వర్‌రెడ్డి అనే రైతుకు చెందిన రెండు ఎద్దులు గుంతపల్లె చెరువులో ప్రమాద వశాత్తు పడి ఆ ప్రమాదంలో మృతిచెందినట్లు బాధిత రైతు పేర్కొన్నారు. రెండు ఎద్దుల విలువ రూ.2 లక్షలు ఉంటుందని, ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు.

తాగునీటికి కటకట

ఉన్నతాధికారులు స్పందించాలని ప్రజల వేడుకోలు



తొలగించిన పైప్‌లైన్

ప్రజాశక్తి - కొండాపురం

చుట్టూ నీరున్నా.. మండలంలోని ప్రజలకు మాత్రం తాగునీటి కష్టాలు తప్పడంలేదు. మండలంలోని 21 గ్రామాలతోపాటు ముద్దనూరు మండలంలోని కొర్రపాడు కూడా గండికోట ప్రాజెక్టులో నీరు నిలుపుట కోసం త్యాగం చేశారు. కానీ ఆ ప్రజలే నేడు తాగునీటికి కటకటలాడాల్సి వస్తోంది. మండల ప్రజలతోపాటు రాష్ట్రంలోని ఇతర జిల్లాలు కడప, అనంతపురం, చిత్తూరు ప్రజలకు కూడా సాగు, తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు మండలంలో ప్రాజెక్టు ఏర్పాటు చేశారు. కానీ ఇక్కడ ప్రజలకు మాత్రం నీటి ఇబ్బందులు తప్పడం లేదు. మండలంలోని అన్ని గ్రామాలకి నీటి సరఫరా కోసం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి నీటి సరఫరా కోసం సిపిడబ్ల్యూసి పథకం ఏర్పాటు చేశారు. ఈ పథకంలో గండికోట ప్రాజెక్టు నుండి కొండాపురం, ముద్దనూరు మండలాల్లో నీరు సరఫరా చేయాల్సినవి. ఈ పథకం ఆదిలోనే కొన్ని రోజులు మాత్రమే నీటి సరఫరా చేశారు.. కానీ రెండేళ్లుగా కొండాపురం మండల వాసులను నీటి సమస్య వెంటాడుతోంది. జాతీయ రహదారి పనులు చేస్తున్న సిఆర్ అసోసియేషన్ సంస్థ నీటి సరఫరా పైపులైన్‌ను ప్రత్యామ్నాయ మార్గం ద్వారా నీటి సరఫరా పునరుద్ధరించి పనులను చేసుకోవాల్సి ఉంది. కానీ ఇక్కడ ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయకుండా పైపులైన్ తొలగించడం వల్ల నీటి సరఫరా ఆగిపోయింది. ఈ సమస్యలను పరిష్కారించాలని సంబంధిత అధికారులకు పలుమార్లు విన్నవించినప్పటికీ పట్టించుకోలేదని, చివరకు గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పరిష్కారం కాలేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా కలెక్టరు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

విద్యా రంగ సమస్యలపై అలుపెరగని పోరాటం

ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవంలో నాయకులు

ప్రజాశక్తి-కడప అర్బన్

విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడుతున్న విద్యార్థి ఉద్యమ వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అని మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సగిలి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నగరంలోని బాలికల కళాశాల వద్ద ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గండి సునీల్‌కుమార్ అధ్యక్షతన ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్1970 డిసెంబర్ 30న కేరళ రాష్ట్రం త్రివేంద్రంలో ఆవిర్భవించిందని పేర్కొన్నారు. అప్పటి నుంచి ఇప్పటివరకు విద్యారంగా సమస్యల పరిస్కారం కోసం నిరంతరం పోరాడుతూ అనేక విజయాలు సాధించిందని చెప్పారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి రాగానే దేశంలో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు లక్ష్యంగా నూతన జాతీయ విద్యా విధానం 2020 విధానాన్ని తీసుకొచ్చి విద్యను ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయకరణ చేసే విధంగా ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. శాస్త్రీయ విద్యతో ముందుకు వెళ్లకుండా అశాస్త్రీయ విద్యా విధానంతో మూఢత్వాన్ని అంధ విశ్వాసాలను పెంచి పోషించి సమాజాన్ని వెనక్కు నెట్టే ప్రయత్నం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యలోకి మతాన్ని చొప్పించి విద్యా వ్యవస్థను పూర్తిగా విచ్ఛిన్నం చేయాలని పూనుకుందని తెలిపారు. విద్యార్థుల మధ్య మతవిద్వేషాలను రెచ్చగొట్టి మత ఘర్షణలు సృష్టించి భయాందోళన వాతావరణాన్ని ప్రేరేపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మనోజ్, జిల్లా కమిటీ సభ్యులు సురేష్, నాయకులు రాజశేఖర్, మోహన్, విద్యార్థులు పాల్గొన్నారు. **జమ్మలమడుగు :**ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించుకోవడం చాలా గొప్ప విషయమని పట్టణ సిపిఎం కార్యదర్శి ఏసుదాసు, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు ఎ.వినయ్ కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని ఎస్ఎఫ్ఐ స్తూపం వద్ద విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ నిరంతరం విద్యారంగ సమస్యల పైన పోరాడుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులను సంఘటితం చేస్తూ అనేక పోరాటాలు నిర్వహించి ఎన్నో విజయాలను సొంతం చేసుకుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసి కార్పొరేట్ విద్యారంగం బలోపేతం కోసం విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారని తెలిపారు.



జమ్మలమడుగు : జెండాను ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చినప్పటి నుంచి రోజుకొక జిఒ తీసుకొస్తూ విద్యారంగాన్ని సర్వనాశనం చేస్తోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యావిధానాన్ని ఎక్కడా అమలు చేయకున్న జిఒ నంబర్ 117 తీసుకొని వచ్చి గ్రామీణ ప్రాంతాలలో ఉండే ప్రాథమిక పాఠశాలలో 3,4,5 చదివే విద్యార్థులను ఉన్నత పాఠశాలలో విలీనం చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కరించాలని ఇప్పటికే అనేక విధాలుగా ఆందోళనలు చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం స్పందించకుండా పోలీసులతో అక్రమ అరెస్టులు చేయించి ఉద్యమాలను అణచివేయాలని చూసిందని చెప్పారు. **బ్రహ్మంగారిమఠం :** మండలంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి యాత్రంపల్లి అజయ్ అధ్యక్షతన జిల్లా అధ్యక్షులు రాహుల్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ 54 సంవత్సరాలు పాటు అలుపెరగని రీతిలో విద్యార్థుల సమస్యల కోసం విద్యార్థుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతుందని చెప్పారు. ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా చెప్పుకో గలిగే ఒకే ఒక్క సంఘం ఎస్ఎఫ్ఐ అన్నారు. అనంతరం మండల కమిటీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు చిన్ను, నాయక్, అజయ్, విద్యార్థుల విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ముందస్తు సంబరాలు



చాపాడు గాయత్రి పాఠశాల, కడప గురుకుల్ విద్యాపీఠ్‌లలో ముందస్తు వేడుకలు నిర్వహిస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక శ్రీచైతన్య పాఠశాలలో ముందస్తు నూతన సంవత్సరం వేడుకలను నిర్వహించారు. శనివారం స్థానిక శ్రీచైతన్య పాఠశాల ఆవరణాన్ని అలకరించారు. ముందస్తు 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలను విద్యార్థులు, ఉపాధ్యాయులకు పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి తెలియజేశారు. ముందస్తు వేడుకల సందర్భంగా విద్యార్థులతో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సంతోషంగా, ఉల్లాసంగా ఉండాలని కరస్పాండెంట్ కోరారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్‌లు చేతన్ రెడ్డి, చైతన్య రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **కడప అర్బన్ :** నగరంలోని ఎన్‌జిఒ కాలనీలో ఉన్న గురుకుల్ విద్యాపీఠ్ హై స్కూల్‌లో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు ఆటపాటలతో కేరింతలు కొట్టారు. నూతన సంవత్సరం కేకును కట్ చేసి 2023 గుడ్ బై చెప్తూ 2024 స్వాగతం పలుకుతూ ఉత్సాహంగా చిందులు వేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఏ. వీర కుమారి, ప్రిన్సిపల్ మునిచంద్ర, వైస్ ప్రిన్సిపల్ నరసింహ, క్యాంపస్ ఇంచార్జ్ విశ్వేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. **చాపాడు :** మండల పరిధిలోని గాయత్రి పాఠశాలలో శనివారం ముందస్తు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శివశంకర్ రెడ్డి , వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నూతన ఏడాదిలో విద్యార్థులు నూతన ఆలోచనలతో ముందుకు సాగాలన్నారు. మంచి అలవాట్లను తమ దినచర్యలో ఉండేలా జాగ్రత్తగా ఉండాలన్నారు. విద్యార్థి దశలో కష్టపడటం వల్ల ఉన్నత స్థితికి చేరుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. అనంతరం విద్యార్థులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కష్టపడే వారికి గుర్తింపు : బిటెక్ రవి

వేంపల్లె : టిడిపిలో కష్టపడే వారికి ఎప్పటికీ గుర్తింపు ఉంటుందని ఆ పార్టీ పులివెందుల ఇన్‌ఛార్జి బిటెక్ రవి పేర్కొన్నారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీ అనే కార్యక్రమానికి సంబంధించి ఇంటింటికి వెళ్లి పథకాలపై ప్రజలకు కార్యకర్తలు తెలియ జేయాలని పేర్కొన్నారు. అధిష్టానం ఆదేశాల మేరకు ప్రతి కార్యకర్త అయా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్ని చురుగ్గా పని చేయాలని కోరారు. యూనిట్ ఇన్‌ఛార్జులు అయా పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉన్న ప్రతి ఇంటింటికీ తిరిగాలని చెప్పారు. నిర్లక్ష్యంగా ఉంటే నష్టం జరుగుతుందని, ప్రతి కార్యకర్తా పార్టీ గెలుపు కోసం పని చేయాలని కోరారు. బూత్ లెవల్‌లో యూనిట్, క్లస్టర్, బూత్ ఇన్‌ఛార్జిగా ఉన్న కార్యకర్తలు బాధ్యతగా పని చేయాలని చెప్పారు. రాబోవు ఎన్నికల్లో టిడిపి పార్టీకి ప్రజల మద్దతు కోరాలని చెప్పారు. పని చేసే కార్యకర్తకు పదవులు దక్కే అవకాశం ఉందని చెప్పారు. నిరుత్సాహం అనేది కార్యకర్తల్లో తొలగి పోవాలని చెప్పారు. వైసిపి ప్రభుత్వం చేపట్టే వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకు పోవాలని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలు గురించి ప్రజలకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, మైనార్టీ కన్వీనర్ తెలంగాణ వలి, బాలకృష్ణారెడ్డి, రవి కుమార్, పిపి చెంద్రాయుడు, ఎద్దుల శేషారెడ్డి, జబిబుల్లా, పీరా సాహెబ్, వేమ నారాయణ, మహమ్మద్ ఇనాయతుల్లా, గోగుల మల్లికార్జున, మడక శ్రీనివాసులు, గోగుల మారుతి, వెంకట రమణ రామాంజనేయురెడ్డి, వీరబద్ర, ఈశ్వరయ్య, నర్సింహులు, వెంకటయ్య, సాదక్ తో పాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

నూర్‌బాషా సంఘం చైర్మన్‌కు సన్మానం

సింహాద్రిపురం : నూర్‌బాషా, దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ రసూల్‌ను లోమడ ఎంపిటిసి రాజా అభినందించారు. శనివారం పులివెందులలోని చైర్మన్ స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా ఎంపిటిసి మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. నూర్ బాషా, దూదేకుల కుల అభ్యున్నతికి దోహద పడాలని ఆయన కోరారు.

ఎలక్ట్రికల్ సైకిళ్లు పంపిణీ

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

మున్సిపల్ ఇన్‌ఛార్జి మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాదవ్, వైస్ చైర్మన్ హఫీజ్ స్థానిక ముఖ్యమంత్రి కార్యాలయంలో శనివారం విభిన్న ప్రతిభావంతులకు ఎలక్ట్రికల్ సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంకా ఎవరైనా నడవలేని వారు ఇబ్బందులు పడుతుంటే దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృఢమైన సంకల్పంతో, ఎంపీ వై.ఎస్.అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా విభిన్న ప్రతిభావంతులకు సైకిళ్లను పంపిణీ చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కో - ఆప్షన్ సభ్యులు దాసరి చంద్రమౌళి, కౌన్సిలర్లు పార్లపల్లి కిషోర్ , రాజశేఖర్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిటెక్ రవి వ్యాఖ్యలు అర్థరహితం : వైసిపి

ప్రజాశక్తి -పులివెందుల రూరల్

గన్ మెన్ తొలగింపుపై బిటెక్ రవి చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని వైసిపి నాయకులు, పులివెందుల పురపాలక చైర్మన్ వల్లెపు వరప్రసాద్, ఎపి పౌరసరఫల శాఖ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, రసూల్, జెసిఎస్ నాయకులు చంద్రమౌళి, కౌన్సిలర్ కిషోర్ పేర్కొన్నారు. శనివారం వైఎస్. మనోహర్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. వైఎస్ కుటుంబం ఎప్పుడూ ఫ్యాక్షనిజాన్ని ప్రోత్సహించదని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని, పులివెందులలో బిటెక్ రవి సింగల్ గా తిరిగినా, ఆయన జోలికి వెళ్లే వారే లేరని పేర్కొన్నారు. ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు మాత్రమే గన్ మెన్ కేటాయించారని, ఆయన మాజీ ఎమ్మెల్సీ కాబట్టి గన్ మెన్ తొలగించారని వారు స్పష్టం చేశారు. వైఎస్ఆర్ 2004లో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 95 శాతం ప్రాజెక్టులను పూర్తి చేశారని, ఐదు శాతం పనులు టిడిపి ప్రభుత్వం చేయడానికి మూడు సంవత్సరాలు పట్టిందా అని విమర్శించారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన ఘనత వైఎస్ కుటుంబానిదేనని తెలిపారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు చంద్రమౌళి, నాయకులు పాల్గొన్నారు.



పరీక్షలను పర్యవేక్షిస్తున్న ప్రధానోపాధ్యాయులు

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - చాపాడు

జనవరి 24న నిర్వహించబోయే జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని చాపాడు విద్యా వనరులలో బాలికల సంరక్షణ అమలు అంశంపై మండలంలోని హైస్కూల్ విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. పెయింటింగ్‌లో చాపాడు హైస్కూల్ పదవ తరగతి విద్యార్థి బి నాగవేణి, డిబేట్‌లో కస్తూరిబా పాఠశాల విద్యార్థి కె రాజేశ్వరి, వ్యాసరచన పోటీలో కస్తూరిబా పాఠశాల విద్యార్థి జి నందిని ప్రథమ స్థానంలో గెలుపొందారు. విద్యార్థులు జనవరి 24న జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీలలో పాల్గొంటారని ఎంఇఒ రవిశంకర్ తెలిపారు. కార్యక్రమంలో జడ్జిలుగా వి.వంశీ కృష్ణ, ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌రావ్ వ్యవహరించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు. **వేంపల్లె :** పోటీ పరీక్షల్లో విద్యార్థులు రాణించినప్పుడే గుర్తింపు వస్తుందని పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్‌ఎం చెరుకూరి శ్రీనువాసులు అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో 'సేవ్ ది గర్ల్ చైల్డ్' అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమ విజేతగా 8వ తరగతికి చెందిన పూజ , ద్వితీయ విజేతగా రోషిని, తృతీయ విజేతగా పావని ప్రతిభ చూపినట్లు చెప్పారు. వక్తృత్వ పోటీలలో మైనార్టీ ఉర్దూ గురుకుల పాఠశాలకు చెందిన పౌజియా మొదటి విజేతగా నిలవగా ద్వితీయ స్థానంలో బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థి ఎన్. జాహ్నవి, తృతీయ స్థానంలో గురుకుల పాఠశాల విద్యార్థి సమీరా, చిత్రలేఖనం పోటీలలో బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలుగా నీరజ, నందీశ్వరి , పూజిత ఎంపికైనట్లు చెప్పారు. మండల స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులు జిల్లా స్థాయిలోనూ రాణించాలని కోరారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ఇన్‌ఛార్జ్ హెచ్‌ఎం చెరుకూరు శ్రీనివాస్ అభినందించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

పాలిటెక్నిక్ కళాశాలకు క్రీడా సామగ్రి వితరణ

సింహాద్రిపురం : మండల పరిధిలోని నిడివిలగల సమీపంలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు రూ.25 వేలు విలువచేసే క్రీడా సామగ్రిని అందజేసినట్లు ప్రిన్సిపల్ తాతాజీ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ బెంగళూరు చెందిన స్కంద ఇంజినీరింగ్ ప్రాజెక్టు 2 ఎం.డి చంద్రశేఖర్ వితరణ చేశారన్నారు. ఇందులో టేబుల్ టెన్నిస్, వాలీబాల్, డిస్కస్ త్రో, ఇతర క్రీడా సామగ్రిని అందజేశారు. సామగ్రిని క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి చేరాలని ఆయన కోరారు.

'గోరుముద్ద' మెనూ ప్రకారం అమలు చేయాలి

ఎర్రగుంట్ల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గోరుముద్ద పథకాన్ని ప్రభుత్వం అందించిన మెనూ ప్రకారం అమలు చేయాలని వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆర్ఎస్ షాహిద్ తెలిపారు. స్థానిక పట్టణ పరిధిలోని బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం గోరుముద్ద పథకం అమలు తీరును ఆయన పరిశీలించారు. గోరుముద్ద మెనూపై విద్యార్థులను ఆరా తీశారు. అనంతరం వారితో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు రోజూ రుచికరమైన భోజనం అందివ్వాలని మిడ్ డే మీల్స్ కాంట్రాక్టర్లకు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గ కన్వీనర్ అబ్దుల్, మండల కన్వీనర్ రుద్రసేనారెడ్డి, గణేష్ పాల్గొన్నారు.



ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో కరస్పాండెంట్

ఒలంపియాడ్‌లో మెరిసిన పబ్లిక్ స్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి - బద్వేలు

ఒలంపియాడ్ పరీక్షలలో పట్టణంలోని పబ్లిక్ స్కూల్ విద్యార్థులు మెరిశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శనివారం పాఠశాలలో వ్యవస్థాపకులు, కరస్పాండెంట్ డాక్టర్ క్రాంతి కుమార్, డాక్టర్ దివ్య చేతుల మీదుగా బంగారు పతకాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టులో నిర్వహించిన అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలంపియాడ్ పరీక్షలలో తమ పాఠశాల నుంచి పాల్గొన్న విద్యార్థులలో 24 మంది బంగారు పతకాలు సాధించడం గర్వంగా ఉందని, పాఠశాల స్థాపించిన మొదటి సంవత్సరంలోనే ఇంతటి ఉన్నత ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన ఆధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లితండ్రులు, అధ్యాపక బృందం పాల్గొని పిల్లలకు శుభాకాంక్షలు తెలిపారు.

త్వరలో ఉమ్మడి జిల్లాల రజక సంఘం సమావేశం

కడప : 2024 నూతన సంవత్సరంలో ఉమ్మడి జిల్లా రజక సంఘం సమావేశం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక సంఘం అధ్యక్షులు పన్నీటి కాశయ్య ఆధ్వర్యంలో కడపలో నిర్వహించనున్నట్లు కడప జిల్లా రజక సంఘం అధ్యక్షులు చేలో రవి ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో కడప జిల్లా రజక సంఘంలో మార్పులు, చేర్పులు, అన్నమయ్య జిల్లా రజక సంఘం నూతన జిల్లా రజక సంఘం కార్యవర్గం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రజక ఉద్యోగ, రజక వ్యాపారవేత్తలు ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర రజక సంఘం అధ్యక్షులు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లాకు సంబంధించిన నూతన శాసనసభ నియోజకవర్గాలకు కూడా సందేశం పంపుతున్నట్లు తెలిపారు.

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

ఖాజీపేట : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి సాధించాలని ఎపిఐఐసి రాష్ట్ర డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షులు అబూబకర్ సిద్ధిక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ఆంజనేయ కొట్టాలు గ్రామపంచాయతీ కొత్త పుల్లూరులో ప్రధాన్ మంత్రి ఉజ్వల యోజన పథకం కింద మహిళలకు ఉచిత ఎల్‌పిజి స్టవ్, సిలిండర్ లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు అన్ని రంగాలలో ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆంజనేయ కొట్టాలు గ్రామ సర్పంచ్ గోపి రెడ్డి పెద్దిరెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు, వార్డు మెంబర్ గుజ్జల మురళీకృష్ణ, వైసిపి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే మాటలు డొల్ల'

ప్రొద్దుటూరు : పట్టణంలో 24వేల మంది పేదలకు ఇళ్లు మంజూరయ్యాయని, వీటిలో వెయ్యి పూర్తయ్యాయని, లబ్దిదారులకు త్వరలో ఇంటి బీగాలు అందజేస్తామని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి ఇటీవల చెప్పిన మాటలు పూర్తిగా డొల్లమాటలని బిజెపి సీనియర్ నాయకులు గొర్రె శ్రీనివాసులరెడ్డి అన్నారు. పెద్దశెట్టిపల్లె సమీపంలోని నిర్మాణంలో ఉన్న ఇళ్లను నాయకులు శనివారం పరిశీలించారు. తమ పరిశీలనలో కేవలం 3 ఇళ్లు మాత్రమే పూర్తి అయ్యాయన్నారు. ఎమ్మెల్యే అబద్ధపు మాటలతో పేదలను మభ్యపెడున్నారని విమర్శించారు. గృహనిర్మాణంలో జరుగుతున్న దోపిడీపై కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు చేపట్టాలని కోరుతామన్నారు.

ఆంక్షలు తప్పక పాటించాలి

కొండాపురం : ప్రతి ఒక్కరూ పోలీసుల విధించిన ఆంక్షలను పాటించాలని పోలీసులు పేర్కొన్నారు. నూతన సంవత్సర సందర్భంగా ప్రజలు విచ్చలవిడితనానికి దూరంగా ఉండాలని చెప్పారు. జాగ్రత్తలు పాటించాలని సూచించారు. 31న అర్ధరాత్రి వరకు మాత్రమే ఉండి తమ అభిమానులకు శుభాకాంక్షలు తెలుపుకోవాలే తప్ప మద్యం సేవించి విచ్చలవిడిగా బైకులలో, వాహనాల్లో తిరిగి ప్రజలకు ఇబ్బంది కల్గించరాదని పేర్కొన్నారు. బైకులు స్పీడ్‌గా నడిపి ప్రమాదాలు కొని తెచ్చుకోరాదన్నారు.